# యోబు 39వ అధ్యాయము

1 అడవిలోని కొండమేకలు ఈనుకాలము నీకు తెలియునా? లేళ్లు పిల్లలు వేయు కాలమును
గ్రహింపగలవా?
2 అవి మోయు మాసములను నీవు లెక్కపెట్టగలవా?అవి యీనుకాలము ఎరుగుదువా?
3 అవి వంగలి తమ పిల్లలను కనును తమ పిల్లలను వేయును.
4 వాటి పిల్లలు పుష్టి కలిగి యెడారిలో పెరుగును అవి తల్లులను విడిచిపోయి వాటియొద్దకు తిరిగిరావు.
5 అడవిగాడిదను స్వేచ్ఛగా పోనిచ్చినవాడెవడు? అడవిగాడిద కట్లను విప్పినవాడెవడు?
6 నేను అరణ్యమును దానికి ఇల్లుగాను ఉప్పుపఱ్ఱను దానికి నివాసస్థలముగాను నియమించితిని.
7 పట్టణపు కోలాహలమును అది తిరస్కరించును తోలువాని కేకలను అది వినదు.
8 పర్వతముల పంక్తియే దానికి మేతభూమి ప్రతివిధమైన పచ్చని మొలకను అది వెదకుకొనును.
9 గురుపోతు నీకు లోబడుటకు సమ్మతించునా? అది నీ శాలలో నిలుచునా?
10 పగ్గమువేసి గురుపోతును నాగటిచాలులో కట్టగలవా? అది నీ చేత తోలబడిలోయలను చదరము
చేయునా?
11 దాని బలము గొప్పదని దాని నమ్ముదువా? దానికి నీ పని అప్పగించెదనవా?
12 అది నీ ధాన్యమును ఇంటికి తెచ్చి నీ కళ్లముందున్న ధాన్యమును కూర్చునని దాని నమ్ముదువా?
13 నిప్పుకోడి సంతోషముచేత రెక్కల నాడించును. రెక్కలును వెండ్రుకలును దానికున్నందున అది వాత్సల్యము
కలదిగా నున్నదా?
14 లేదు సుమీ, అది నేలను దాని గుడ్లను పెట్టును ధూళిలో వాటిని కాచును.
15 దేనిపాదమైన వాటిని త్రొక్కవచ్చుననియైనను అడవిజంతువు వాటిని చితకద్రొక్కవచ్చుననియైనను
అనుకొనకయే యున్నది.
16 తన పిల్లలు తనవికానట్టు వాటియెడల అది కాఠిన్యము చూపును దాని కష్టము వ్యర్థమైనను దానికి
చింతలేదు
17 దేవుడు దానిని తెలివిలేనిదిగా జేసెను. ఆయన దానికి వివేచనాశక్తి నన్నుగ్రహించి యుండలేదు.
18 అది లేచునప్పుడు గుఱ్ఱమును దాని రౌతును తిరస్కరించును
19 గుఱ్ఱమునకు నీవు బలమునిచ్చితివా? జూలు వెండ్రుకలతో దాని మెడను కప్పితివా?
20 మిడతవలె అది గంతులు వేయునట్లు చేయుదువా? దాని నాసికారంధ్ర ధ్వని భీకరము.
21 మైదానములో అది కాలు దువ్వి తన బలమునుబట్టి సంతోషించును. అది ఆయుధధారులను
ఎదుర్కొనబోవును.
22 అది భయము పుట్టించుదానిని వెక్కిరించి భీతినొందకుండును. ఖడ్గమును చూచి వెనుకక తిరుగదు.

23 అంబుల పొదియు తళతళలాడు ఈటెలును బల్లెమును దానిమీద గలగలలాడించబడునప్పుడు

24 ఉద్దండకోపముతో అది బహుగా పరుగులెత్తును
అది బాకానాదము విని ఊరకుండదు.

25 బాకానాదము వినబడినప్పుడెల్ల అది అహా అహా అనుకొని దూరమునుండి యుద్ధవాసన తెలిసికొనును
సేనాధిపతుల ఆర్భాటమును యుద్ధఘోషను వినును.

26 డేగ నీ జ్ఞానముచేతనే ఎగురునా? అది నీ ఆజ్ఞవలననే తన రెక్కలు దక్షిణదిక్కునుకు చాచునా?

27 పక్షిరాజు నీ ఆజ్ఞకు లోబడి ఆకాశవీధి కెక్కునా?

28 అది రాతికొండమీద నివసించును కొండపేటుమీదను ఎవరును ఎక్కజాలని యెత్తుచోటను గూడు
కట్టుకొనును.

29 అక్కడనుండియే తన యెరను వెదకును. దాని కన్నులు దానిని దూరమునుండి కనిపెట్టును.

30 దాని పిల్లలు రక్తము పీల్చును హతులైనవారు ఎక్కడనుందురో అక్కడనే అదియుండును.

# Job 39

1 Knowest thou the time when the wild goats of the rock bring forth? or canst thou mark when the hinds do calve?

2 Canst thou number the months that they fulfil? or knowest thou the time when they bring forth?

3 They bow themselves, they bring forth their young ones, they cast out their sorrows.

4 Their young ones are in good liking, they grow up with corn; they go forth, and return not unto them.

5 Who hath sent out the wild ass free? or who hath loosed the bands of the wild ass?

6 Whose house I have made the wilderness, and the barren land his dwellings.

7 He scorneth the multitude of the city, neither regardeth he the crying of the driver.

8 The range of the mountains is his pasture, and he searcheth after every green thing.

9 Will the unicorn be willing to serve thee, or abide by thy crib?

10 Canst thou bind the unicorn with his band in the furrow? or will he harrow the valleys after thee?

11 Wilt thou trust him, because his strength is great? or wilt thou leave thy labour to him?

12 Wilt thou believe him, that he will bring home thy seed, and gather it into thy barn?

13Gavest thou the goodly wings unto the peacocks? or wings and feathers unto the ostrich?

14Which leaveth her eggs in the earth, and warmeth them in dust,

15And forgetteth that the foot may crush them, or that the wild beast may break them.

16She is hardened against her young ones, as though they were not her's: her labour is in vain without fear;

17Because God hath deprived her of wisdom, neither hath he imparted to her understanding.

18What time she lifteth up herself on high, she scorneth the horse and his rider.

19Hast thou given the horse strength? hast thou clothed his neck with thunder?

20Canst thou make him afraid as a grasshopper? the glory of his nostrils is terrible.

21He paweth in the valley, and rejoiceth in his strength: he goeth on to meet the armed men.

22He mocketh at fear, and is not affrighted; neither turneth he back from the sword.

23The quiver rattleth against him, the glittering spear and the shield.

24He swalloweth the ground with fierceness and rage: neither believeth he that it is the sound of the trumpet.

25He saith among the trumpets, Ha, ha; and he smelleth the battle afar off, the thunder of the captains, and the shouting.

26Doth the hawk fly by thy wisdom, and stretch her wings toward the south?

27Doth the eagle mount up at thy command, and make her nest on high?

28She dwelleth and abideth on the rock, upon the crag of the rock, and the strong place.

29From thence she seeketh the prey, and her eyes behold afar off.

30Her young ones also suck up blood: and where the slain are, there is she.